తాదాత్మ్యం ఉండదు. వాడికి రీబర్త్ వచ్చి తీరుతుంది. అంటే చదువులేని వాడికీ మూర్ఖత్వం ఉంటుంది. చదువు ఉన్నవాడు మూర్ఖుడే. మనం ఎంత చదువుకున్నా, ఎంతడబ్బు సంపాదించుకున్నా మన కేరాఫ్ ఎడ్రస్ ఇంక స్మశానం. మనకు ముసలితనం వచ్చేసింది, ఇంక చావేగతి. అప్పుడు ఏడ్చినా లాభం ఏమిటి? నువ్వు విషయాలను చింతించినప్పుడే నీకు కోరిక కలుగుతుంది కాని విషయచింతన లేనప్పుడు నీకు కోరిక ఉదయించదు. అయితే కోరిక నెరవేరకపోతే కోపం వస్తుంది. బుద్ధి 24 గంటలూ కోపంగా ఉంటే ఆ బుద్ధికి విజ్‌డమ్ పోతుంది, డిస్‌క్రిమినేషన్ పోతుంది. అప్పుడు బుద్ధి పాడైపోతుంది. బుద్ధి పాడైపోతే వాడి జీవితం అంతా భ్రష్టత్వమే. వాడు ఈ లోకంలో సుఖపడడు, పరలోకంలో సుఖపడడు. విషయచింతన వలన బుద్ధి పాడవుతుంది. బుద్ధి పాడైపోతే జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది, ఏకాగ్రత తగ్గిపోతుంది. ఏకాగ్రత ఎప్పుడైతే తగ్గిపోయిందో అప్పుడు గ్రహింపుశక్తి కూడా తగ్గిపోతుంది. అందుచేత బుద్ధిని ఎప్పుడూ బేలెన్స్‌డ్‌గా ఉంచుకోవాలి.

శివభక్తులు శివుడు అంటారు. విష్ణుభక్తులు విష్ణువు అంటారు. కానీ అద్వైత సాంప్రదాయంలో ఉన్నవాళ్ళు బ్రహ్మము, బ్రహ్మము అంటారు. ప్రాణం పోయేటప్పుడు ఇతర లోకాలకి వెళ్ళకుండా మీరు బ్రహ్మములో ఐక్యం అవ్వాలి అనుకుంటే దానికి భగవంతుడు భగవద్గీతలో ఏమని చెబుతున్నాడు అంటే ప్రశాంతమనసం అంటే సర్వకాలసర్వఅవస్థల్లో శాంతచిత్తం కలిగిఉండాలి. అంటే మీకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నా, ప్రతికూలంగా ఉన్నా శాంతచిత్తం కలిగి ఉండాలి. మీ మనస్సులో ఏదైనా కల్మషం ఉంటే ఆ కల్మషాన్ని మీరు పోగొట్టుకోవాలి. వాడు మాత్రమే ప్రాణం పోయేటప్పుడు బ్రహ్మములో ఐక్యమవుతాడు. బ్రహ్మభూతం అంటే పరమాత్మయందు ఏకీభావం పొందుతాడు. పరిశుద్ధమైన హృదయం కలవారు ధన్యులు. వారు దేవుని చూసెదరు. వారు సమాధానం పొందుదురు వాళ్ళు భగవంతుని రాజ్యానికి అర్హులు అవుతారు. భగవంతుడితోటి ఏకీభావం పొందుతారు. మళ్ళీ ఈ భూమి మీదకు రానక్కరలేదు. కల్మషం లేనివాడు, పరమపవిత్రుడు, ఉత్తమోత్తముడు మాత్రమే బ్రహ్మములో ఐక్యమవుతాడు. అయితే మనం ఇప్పుడు ప్రిపేర్ అవ్వాలి. పరీక్షలకి వెళ్ళేవాడు ప్రిపేర్ అవ్వకుండా వెడితే ఫెయిల్ అయిపోతాడు. మనం కూడా బ్రహ్మము అనుభవంలోనికి తెచ్చుకోవటానికి ప్రిపేర్ అవ్వకుండా చనిపోతే, చనిపోయేటైములో బ్రహ్మములో ఏకీభావం పొందలేము.





ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 18 | సంచిక : 05 | జనవరి 2013

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక

పేజీలు : 16

గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 15/-

చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....

తణుకు ........... 18-11-2012

గొరగనమూడి . 13-12-2012

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 18-11-2012, తణుకు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

మనిషి పుట్టిన తరువాత చనిపోయేవరకూ ఎవరి రోజులు సమానంగా వెళ్ళవు. ప్రతీవాడి జీవితంలోను హెచ్చుతగ్గులు ఉంటాయి. మీ సంసారం ఈ రోజు పచ్చగా ఉండవచ్చు, రేపు కష్టాలు రావచ్చు. ఏరోజు ఎలా ఉంటుందో మనం ఏమీ చెప్పలేము. ఇప్పుడు మనం ఆరోగ్యంగా ఉన్నాము, రేపు ఎలా ఉంటామో చెప్పలేము. యిక్కడ పరమాత్మ చెప్పేది ఏమిటంటే పరిస్థితులు నీకు అనుకూలంగా ఉన్నా, ప్రతికూలంగా ఉన్నా అంటే నీకు సమాజపరంగా, కుటుంబపరంగా, ప్రకృతిపరంగా ఎన్ని సమస్యలు వచ్చినా నువ్వు ఎప్పుడూ నిత్య సత్వగుణంలో ఉండటానికి ప్రాక్టీసు చెయ్యి. పరిస్థితులు నీకు బాగా అనుకూలంగా ఉన్నా అంటే మీరు ఊహించిన దానికంటే ఎక్కువ అదృష్టం వచ్చేసినా లేకపోతే ఉన్నదిపోయి దురదృష్టం మిమ్మల్ని వెంటాడుతూ ఉన్నా, ఎప్పుడూ సత్వగుణంలో ఉండేటట్లు అలవాటు చేసుకోండి, అదే సాధన. సత్వగుణం వస్తూ ఉంటుంది, వెళ్ళిపోతూ ఉంటుంది, మరల వస్తూ ఉంటుంది. వెళ్ళిపోతూ ఉంటుంది. అలాకాదు, నీకు పరిస్థితులు ఎలా ఉన్నా ఎప్పుడూ సత్వగుణాన్ని అంటిపెట్టుకొని ఉండాలి. ఎప్పుడూ నిత్యసత్వగుణంలో ఉండేటట్లు ప్రాక్టీసు చేస్తే ఆత్మజ్ఞానం నిన్ను వరిస్తుంది.

మూర్తిరాజుగారు ఈ మధ్యనే స్వర్గస్థులయినారు. ఆయన గ్రామాలలో స్కూళ్ళు, కాలేజీలు కట్టించారు. అది చాలా మంచిపని.

ఆయన శరీరం వెళ్ళిపోయినా ఈ విద్యాసంస్థలు ఆయన పేరును కలకాలం మనకు సూచిస్తూ ఉంటాయి. మూర్తిరాజు గారు చాలా ధైర్యమయిన మనిషి. ఆయనకు ఒకే అబ్బాయి, వాడు 14వ సంవత్సరంలో స్వర్గస్థుడయ్యాడు. ఆయనను పరామర్శ చేయటానికి వెళితే మనం చేయవలసింది చేసాము, మన చేతులలో లేనిదాని గురించి బాధపడటం ఎందుకు అనేవారు. పూర్వపురోజులలో కలరాలు, మసూచికాలు వచ్చి ఊరిలో చాలామంది చనిపోయేవారు. తిలక్‌గారి మనవడు 15వ సంవత్సరంలో చనిపోయాడు. ఆయనను పరామర్శించడానికి చాలామంది వెళ్ళేవారు. ఆయన ఏమని చెప్పేవారంటే సంక్రాంతి ముందు భోగిమంటలు వేసుకుంటారు ఊరిలోనివాళ్ళు. అందరూ పుల్లలు తీసుకొని వెళ్ళి భోగిమంటల్లో వేస్తారు. అయితే ఇప్పుడు కలరా అనే భోగిమంట వచ్చింది. మా యింటిలోనుండి కూడా ఒక పుల్ల వేయాలి కదా అందుచేత భగవంతుడు తీసుకొని పోయాడు అని చెప్పేవారు. గాంధీగారిని మహాత్ముడు అంటారు, తిలక్‌గారిని లోకమాన్యుడు అంటారు. తిలక్‌గారికి స్వాతంత్ర్యం గురించి తప్ప ఇంకో గొడవ లేదు. నేను బతికి ఉండగానే స్వాతంత్ర్యం సంపాదించాలి, నేను పుట్టిందే దానికోసం, అది సాధించి తీరతాను అనేవారు. ఆయన జైలులో ఉండగా ఆయన భార్య చనిపోయింది. మాకు క్షమార్పణ చెప్పుకొంటే మిమ్మల్ని వదిలేస్తాము అని బ్రిటిష్ గవర్నమెంట్ వారు అన్నారు. ఇప్పుడు నేను ఇంటికి వెళితే నా భార్య బతుకుతుందా? మీకు క్షమార్పణ చెప్పి భార్యను చూడటానికి వెళ్ళను అని చెప్పాడు. వాడు తిలక్. అంటే ఆయనకు కుటుంబసభ్యుల కంటే ఆయన చేసే పనే ముఖ్యం, ఆయన కర్మయోగి. ఆయన భగవద్గీతకు వ్యాఖ్యానం కూడా వ్రాసారు.

అరుణాచలంలో 1906 ఆ టైములో ప్లేగువ్యాధి వచ్చింది. చనిపోతాము అనే భయంతో చాలామంది ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోయారు. భగవాన్ మాత్రం ఊరు విడిచిపెట్టి వెళ్ళలేదు. ఆ టైములో భగవాన్ అమ్మవారి గుడిలో ఉండేవారు. అప్పుడు ఆయనకు ఆహారం తీసుకొని వచ్చేవారు కూడా ఎవరూ లేరు. అందుచేత ఎక్కువగా కాయలు అవీ తినేవారు. ప్లేగువ్యాధి వచ్చింది, మనం కూడా చనిపోతాము, అందుచేత ఎక్కడికయినా వెళ్ళిపోదాము అని మరణభయం ఆయనకు ఏమీలేదు. అసలు మరణభయం ఉన్నవాడు గురువేకాదు. చనిపోయేవాడు గురువు కాదు. గురువు అంటే చైతన్యం, గురువు అంటే ఆత్మ. భగవద్గీతను సైన్సుతో పోల్చిచెపుతున్నారు. అలా గీతను సైన్సుతో పోల్చటం వలన గీతయొక్క గౌరవం







చెప్పాను. కొంతమందికి ఇచ్చే అలవాటు ఉండదు. అంటే వాడు మైజర్ అయిపోతాడు. మైజర్ అయ్యేకొలదీ వాడు పాడైపోతాడు. వాడి మంచితనంగాని, వాడి డబ్బుగాని, వాడి చదువుకాని ఎవ్వడితోటి షేర్ చేసుకోడు. ఐనస్టీన్ గొప్ప సైంటిస్టు. ఆయన దగ్గరకు మూడవ తరగతి పిల్లలు, నాలుగవ తరగతి పిల్లలు లెక్కలు చెప్పించుకోవటానికి వెళితే వీళ్ళు నాదగ్గరకు వచ్చారు ఏమిటి? అని విసుగు పడకుండా వాళ్ళకి లెక్కలు చెప్పేవాడు వాడు ఐనస్టీన్. ఒక విద్య ఉన్నవాడు ఇంకో విద్య లేనివాడికి చెప్పడు. ఒక డబ్బు ఉన్నవాడు ఇంకో డబ్బులేనివాడితోటి షేర్ చేసుకోడు. అలెగ్జాండర్ దేశాలన్నీ జయించి చనిపోయినప్పడు ఒట్టిచేతులతో వెళ్ళిపోయాడు. మీకు ఎన్నివేలకోట్లు ఉన్నా మీరు చనిపోయినప్పడు మీ ఇంటి దగ్గర నుంచి ఒక గుండుసూది పట్టుకెళ్ళగలవా అన్నాడు గురునానక్.

మనస్సు, ఇంద్రియాలు మీకు స్వాధీనం లేకపోతే బుద్ధి స్థిరపడదు. నీకు బుద్ధి స్థిరపడకపోతే జ్ఞానయోగానికి నువ్వు ఎంటర్ అవ్వలేవు. ఈ కర్మయోగం, భక్తియోగం నీకు జిజ్ఞాస కలగచేస్తుంది. జిజ్ఞాస కలిగాక నీకు జ్ఞానం వస్తుంది. దానికి డబ్బు పెట్టుబడి అక్కరలేదు. తెలుసుకోవాలనే కాంక్ష సరిపోతుంది. మన హృదయంలో ఒక నిజం ఉంది, అది మనకి అర్థంకాకపోవచ్చు కానీ శాస్త్రాలన్నీ చెబుతున్నాయి. శాస్త్రం అబద్ధం చెబుతుందా? మీ అమ్మగారే నీకు అసత్యం చెప్పరే! మరి శాస్త్రం అసత్యం చెబుతుందా? శాస్త్రం చెప్పేది సత్యం అందుచేత మనం శాస్త్రాన్ని ప్రమాణంగా తీసుకోవాలి. అయితే మన అలవాట్లు యొక్క వేగం వలన ఆ శాస్త్రం చెప్పిన వాక్యం మీద మనకి నమ్మకం కలగటంలేదు. మనం ఎలా బోనులో పడతామో భగవంతుడు చెబుతున్నాడు. నువ్వు విషయాలని చింతిస్తున్నావు అనుకో ఆ విషయాల మీద నీ బుద్ధి ఆకర్షింపబడుతుంది. విషయచింతన విషంకంటే ప్రమాదం. విషం ఆ శరీరాన్ని చంపేస్తుంది. విషయచింతన కొన్నివేల జన్మలకి కారణం అవుతుంది. మీరు రాబోయే జన్మ ఎటువంటిది వస్తుంది అని అడగకండి. నువ్వు ఇంకో పదినిమిషాలలో చనిపోతావు అనగా ఈ సటిల్ బోడీ ఎటువంటి గ్రాస్‌బోడీ రావాలని అనుకుంటోంది అని భగవంతుడు చూస్తాడు. భగవంతుడు సర్వసాక్షి కదా! దానిని బట్టే నీకు పునర్జన్మని ఇస్తాడు. ఇప్పడు మీరు అందరూ పునర్జన్మకు తయారైపోతున్నారు. ఎంత చదువు చదువుకున్నా, ఎంత డబ్బు సంపాదించినా చివరికి చావటానికే కదా! చనిపోయేటప్పడు నేను చనిపోతున్నాను అనే తలంపు వాడికి ఉంటుంది కానీ ఏది చనిపోదో దానితోటి వాడికి

లగ్నం చెయ్యాలి. మనస్సుకి విషయచింతన ఎక్కువ ఉంటుంది, పరమాత్మ చింతన ఉండదు. నీకు విషయచింతన తగ్గాలి అంటే విషయాలని చింతిస్తూ తగ్గించుకోలేవు. పరమాత్మ చింతన చేయాలి. నీకు డిఓషన్ ఉండాలి. ఈశ్వరుడు చెప్పిన వాక్యము కూడా ఈశ్వరుడితో సమానమే. మాట ఒకటి పని ఒకటి కాదు. మాట, మనస్సు, పని అన్నీ ఒకటిగా ఉండాలి. కొంతమంది మాటలు నిదానంగా ఉండవు. వాళ్ళు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. ఏమిటండీ నిన్న అలా చెప్పారు, ఇవాళ ఇలా చేశారు అంటే అప్పుడు అలా తోచింది, ఇప్పుడు ఇలా తోచింది అంటారు. చాలామంది ఎక్కువ అబద్ధాలు చెబుతారు. కారణం ఏమిటంటే వాడికి లోపల ఏవో కోరికలు ఉంటాయి, ఆ కోరికలు నెరవేర్చుకోవటానికి వాడు అబద్ధాలు చెబుతూ ఉంటాడు. మనకి శత్రువు మనుషులుకాదు, మన కోరికే మనకు శత్రువు. నువ్వు నిరంతరం పరమాత్మ చింతన చేస్తూ ఉంటే నీ వాసనలు బలహీనమవుతాయి. మీకు ఇష్టాలు, అయిష్టాలు లేనప్పుడు మనస్సు బాహ్యముఖానికి రాదు. మీ ఆయన అంటే మీకు ఇష్టం అనుకోండి మీ మనస్సు బాహ్యముఖానికి వచ్చేస్తుంది. ఈ రాగద్వేషాలే మనల్ని ముంచేస్తున్నాయి. ఈ ఇష్టాలు, అయిష్టాలు ఎంటర్ అవ్వకుండా మనం చూచుకోవాలి. దొంగ ఇంట్లోకి వచ్చాక పోరాడటం కష్టం. దొంగ ఇంట్లోకి ఎంటర్ అవ్వకుండా చూసుకుంటే తేలిక. రాగద్వేషాలు అసలు లోపలకు రాకుండా చూసుకోవాలి. ఒకసారి ఎంటర్ అయిన తరువాత వాటితోటి పోరాడటం చాలాకష్టం.

రామకృష్ణపరమహంస అన్నారు మీరు భగవంతుడిని తెలుసుకోవటానికి మరీ కష్టపడ నక్కరలేదు. మీ ఇంట్లో ఎవరో ఒకరి మీద మీకు బాగా ఇష్టం ఉంటుంది కదా ఆ ఇష్టం పరమేశ్వరుడి మీదకి మళ్ళిస్తే మీరు బాగుపడిపోతారు. మీకు నిరంతరం పరమాత్మ చింతన ఉంటే విషయచింతన తగ్గిపోతుంది. మీకు ఇంట్లో వాళ్ళమీద ఉన్న ఇష్టం ఈశ్వరుడిపట్ల ఉంటే మీకు మోక్షం వస్తుంది. లవ్‌మి, మోర్ లవ్‌మి, మోర్ అండ్ మోర్ లవ్‌మి. భగవంతుడు అడుగుతున్నాడు మీరు నన్ను ప్రేమించండి అని. నాకు పుష్పాలు ఇవ్వండి, నాకు ఆకులు ఇవ్వండి, ఏమీ లేకపోతే నీళ్ళు ఇవ్వండి అని అడుగుతున్నాడు. ఒక ఆఫీసర్ నన్ను అడిగారు భగవంతుడు నాకు ఆకు ఇవ్వండి, పుష్పం ఇవ్వండి, నీళ్ళు ఇవ్వండి అని భగవద్గీతలో ఎందుకు అలా అడుగుతున్నాడు అన్నారు. నేను చెప్పాను ఆయనే నీళ్ళు ఆయనకు నీళ్ళు ఎందుకండి. ఆయనే ఆకులో ఆకై ఉన్నాడు అన్నీ ఆయనే కానీ మనకి గివ్వింగ్ హేబిట్ నేర్పటానికి అని



- 1 -



పెరుగుతుంది అనుకొంటున్నారు కానీ అలా పోల్చటం వలన భగవద్గీత యొక్క గౌరవం తగ్గిపోతుంది. సైన్సు అనేది నీ మెదడులో నుండి వచ్చింది. కాని భగవద్గీత ఎవడు చెప్పాడు, పరమాత్మ చెప్పాడు. బి.ఎమ్.ఐ కాంప్లెక్సు లేని వాడు యిది చెప్పాడు. అంటే శరీరంతోటి, మనస్సుతోటి, తెలివితేటలతోటి సంబంధం లేని మనిషి చెప్పాడు. ఈ మూడింటికీ అతీతంగా ఉన్న ఆత్మస్వరూపం, చైతన్యస్వరూపం చెప్పింది. ఇది జ్ఞాపకం ఉంచుకోండి. మనందరికీ నేను ఉంది, సైంటిస్టుకి నేను ఉంది, భక్తుడికి నేను ఉంది అందరికీ నేను ఉంది. నో ఐ స్టేట్ అంటే ఎక్కడయితే ఈ నేను లేదో ఆ స్థితిని పొందినవాడు భగవద్గీత చెప్పాడు. రమణమహర్షిగారు ఏమన్నారంటే 'ది సొల్యూషన్ టు ఆల్ యువర్ ప్రోబ్లమ్స్ ఈజ్ టు సి హూ హేజ్ ఇట్', ఇది ఒక మంత్రం. నీకు కుటుంబపరంగా, సమాజపరంగా అనేక సమస్యలు ఉండవచ్చు, ఈ సమస్యలు అన్నీ ఎవరికి వస్తున్నాయి? మీ శరీరానికి వస్తున్నాయా, మీ శరీరానికి రావటంలేదు. మరి ఎవరికి వస్తున్నాయి. మీరు నేను, నేను అంటున్నారు కదా, ఆ నేనుకే ఈ సమస్యలు అన్నీ వస్తున్నాయి. ఆ నేను ఎవరవో చూడు, దానిని విచారణ చెయ్యి. ఆ నేను ఎప్పుడయితే పోయిందో దానికి వచ్చే ఈ సమస్యలు అన్నీ కూడా పోతాయి. అసలు సమస్యలు లేకుండా మనిషి లేడు కదా. సముద్రంలో కెరటాలు వచ్చినట్లుగా సమస్యలు వస్తూఉంటాయి. స్వామీజీ ఏమన్నారంటే సముద్రంలో కెరటాలు ఆగిన తరువాత స్నానం చేద్దామని కనిపెట్టుకొని ఉండకండి. మీ సంసారంలో అనేక సమస్యలు వస్తూఉంటాయి. ఒక సమస్యకూ ఇంకో సమస్యకూ మధ్యన సాధన చేసి బాగుపడండి అంతేగాని మనకు సమస్యలు లేనప్పుడు యింటి దగ్గర కూర్చొని ధ్యానం చేసుకొందాము, రామనామం చేసుకొందాము అంటే కెరటాలు తగ్గిన తరువాత సముద్రస్నానం చేద్దాము అనుకోవటం ఎటువంటిదో ఇదీ అటువంటిదే అని స్వామీజీ చెప్పారు. ఎవరికి ఈ సమస్యలు అన్నీ వస్తున్నాయో ఆ నేను లేని స్థితిలో ఉన్నవాడు పరమాత్మ, ఆయన భగవద్గీత చెపుతూఉంటే దానిని ఎవడో సైంటిస్టు చెప్పిన దానితో పోలిస్తే అది భగవంతుడికి అపచారం. సైన్స్, టెక్నాలజీ మనస్సుకు కంట్రోలు ఇవ్వవు, వాటివలన నీ శరీరానికి కంఫర్టు వస్తుంది కానివాటి ద్వారా నీవు నో మైండ్‌స్టేట్ పొందటానికి అవకాశం లేదు. ప్రతి సబ్జక్టుకు లిమిట్స్ ఉంటాయి. ఆ సబ్జక్టులో కృషిచేసిన వారందరికి నేను ఉంది. ఇది ఒక్కటి జ్ఞాపకం పెట్టుకోండి. అసలు నేను అంటే ఎలా ఉంటుందో తెలియని స్థితిలో అంటే నో ఐ స్టేట్‌లో పెర్మనెంట్‌గా ఉండి

పరమాత్మ భగవద్గీతను చెప్పాడు. నేను కళ్యాణమండపం కట్టించాను, స్కూలు కట్టించాను, ఇవన్నీ నేను సాధించాను అనుకొంటాము కదా, వీటి అన్నింటికీ నేను కర్తనా అని రామకృష్ణపరమహంసగారిని అడిగారు. నువ్వు కర్తవు కాదు, అకర్తవే అని చెప్పారు. మీరందరూ ఏదో యింట్లో పుట్టారు కదా అది మీరు ఇష్టపడి పుట్టారా అంటే ఇది అంతా ఈశ్వరసంకల్పం. జీవితంలో ప్రతీ సంఘటన ఈశ్వరసంకల్పం ప్రకారం జరుగుతుంది. అందుచేత నువ్వు కర్తవుకాదు, నువ్వు అకర్తవే. కర్త ఈశ్వరుడే. వెంటనే ఆయన ఏమని చెప్పారంటే నువ్వు అకర్తవే కాని నువ్వు పని చేసేటప్పుడు నేను కర్తను అనే చెయ్యి అన్నాడు. సత్యం ఏమిటి అంటే నువ్వు అకర్తవే కాని నువ్వు పనిచేసేటప్పుడు నేను కర్తను అనుకొనే చెయ్యి అంటే నీ యిష్టం వచ్చినట్లు నువ్వు పనిచేసి దేవుడే చేయించాడు అంటే ఎలా కుదురుతుంది, నువ్వు చేసే పనికి నువ్వు బాధ్యత వహించాలి. బాధ్యతలు విడిచిపెట్టి పారిపోవద్దు, నేను అకర్తనే అని పనిలోనుండి ఎస్కేప్ అవ్వటానికి ప్రయత్నం చెయ్యవద్దు. నేను కర్తను అని పనిచేసేటప్పుడు నీకు బాధ్యత ఉంటుంది, అప్పుడు నువ్వు డ్యూటీ పెర్ఫెక్ట్‌గా చేస్తావు అని చెప్పారు. చర్చిల్ ఏమన్నాడంటే నీకు ఔన్నత్యం కావాలి అంటే ఏదో మంత్రిపదవి చేయటం వలన, బాగా చదువుకోవటం వలన, బాగా డబ్బు సంపాదించటం వలన నీకు గ్రేట్‌నెస్ రాదు., భగవంతుడు నీకు కేటాయించిన పనిని బాధ్యతగా, నువ్వు చేయగలిగితే అప్పుడు నీకు ఔన్నత్యం వస్తుంది. నీకు బాధ్యతారాహిత్యం ఉండకూడదు. ఎవరికయితే డబ్బు ఉందో, ఎవరికయితే అధికారం ఉందో వారందరూ తెలివైనవారు అని మనం అనుకొంటాము, అది మన అమాయకత్వానికి గుర్తు. వారి ప్రారబ్ధాన్ని బట్టి అధికారం రావచ్చు, డబ్బురావచ్చు. అంతమాత్రంచేత వారు తెలివైనవారు, గొప్పవారు అని కాదు. భగవంతుడు మీకు ఏపని అయితే కేటాయించాడో ఆపనిని విడిచిపెట్టి పారిపోకుండా, బాధ్యతపెట్టుకొని మీ శరీరం ద్వారా ఆపనిని శ్రద్ధతో చేయండి. అలా పనిచేయటం వలన మీ కోరికతో సంబంధం లేకుండా మీకు గ్రేట్‌నెస్ వస్తుంది, అప్పుడు మీరు గ్రేట్‌మేన్ అవుతారు.

టాగూర్ ఒకసారి రామకృష్ణుడి గురించి చెపుతూ ఆయన సెయింటే కాని అవతారపురుషుడు కాదు అని చెప్పారు. ఆయన అంచనా పొరపాటు. అవతారపురుషుడు అంటే రాముడిలాగా దుష్టశిక్షణ, శిష్టరక్షణ ఉండాలి అని ఆయన ఉద్దేశ్యం. ప్రతీ అవతారంలో ఆ అవతారం ఏపనికయితే వచ్చిందో అదే జరుగుతుంది. రాక్షససంహారం చేస్తేనే అవతార







పెద్దగా డబ్బు ఖర్చు అవ్వదు. సాధన చేసేవాళ్ళు సినిమాలకి వెళ్ళకండి. మీరు నెలరోజుల సాదనచేసి ఒక సినిమాకి వెళితే నెలరోజుల చేసిన సాధన పోతుంది. సినిమా అనేది ఒక వ్యాపారం. వాడు మనల్ని పవిత్రంగా ఉంచడానికి, మన బుద్ధిని శుద్ధి చెయ్యటానికి సినిమా తియ్యడు. సినిమా డబ్బులకోసం తీస్తున్నాడు. ఎలా తీస్తే డబ్బులు వస్తాయో అలా సినిమా తీస్తాడు కానీ, నీ బాగుకోసం వాడు సినిమా తియ్యడు. మనం చేసే స్నేహాల విషయంలో, చదివే గ్రంధాల విషయంలో బహు జాగ్రత్తగా ఉండాలి.

ఏసుక్రీస్తు పేరు, రాముడి పేరు, జ్ఞానానంద పేరు మనం రోజూ వింటున్నాం. కానీ వాళ్ళ ఔన్నత్యం మనకి తెలియటంలేదు. వారిని కళ్ళతోటి చూస్తున్నాం, వారు చెప్పిన మాటలు చదువుతున్నాం కానీ వాళ్ళ లోపల ఉన్న ఔన్నత్యం మనకి అర్దం కావటంలేదు. వాళ్ళు గొప్ప వాళ్ళు అని తెలిసినా వాళ్ళ గొప్పతనం మనకళ్ళకి కనపడటం లేదు. మనలో పవిత్రత లేదు కాబట్టి వాళ్ళ ఔన్నత్యం మనం గ్రహించలేకపోతున్నాం. ఆచార్యులవారు చెప్పంది ఏమిటంటే నువ్వు ఏదో కర్మ చేస్తే నీకు జ్ఞానం రాదు. నువ్వు కోరికలేని కర్మ చేస్తే నీ మనస్సుకి శుద్ధి వస్తుంది, నీ బుద్ధికి శుద్ధి వస్తుంది. అది జ్ఞానం వైపుకి తిరుగుతుంది. నీ బుద్ధికి శుద్ధి లేదు అనుకో, నీ బుద్ధికి పవిత్రత, ఏకాగ్రత లేదు అనుకో నీకు ఆత్మజ్ఞానం సంపాదించాలనే జిజ్ఞాస కూడా రాదు. మీకు ఈశ్వరుడి పట్ల అకారణభక్తి కలగాలి. సగుణబ్రహ్మం, నిర్గుణబ్రహ్మం. ఈశ్వరుడు అంటే ఇక్కడ సగుణబ్రహ్మం. గుణాలతో కూడినవాడు. అంటే నువ్వు పుణ్యం చేస్తే ఫలితం ఇస్తాడు. పాపం చేస్తే శిక్ష ఇస్తాడు. వాడిని ఈశ్వరుడు అంటారు. నువ్వు ఎంతకాలం జీవించాలి, ఎప్పుడు చనిపోవాలి, ఈ జీవితంలో ఎన్ని పాఠాలు నేర్చుకోవాలి, తరువాత జన్మలో నిన్ను ఎక్కడకు ట్రాన్స్‌ఫర్ చెయ్యాలి అనేది అంతా ఆయనే చూసుకుంటాడు, మీకు ట్రాన్స్‌ఫర్ ఇప్పడు రాదు. శరీరం పోయేటప్పుడు ట్రాన్స్‌ఫర్ ఇస్తారు. తరువాత మీకు స్థూలశరీరం వచ్చినప్పుడు ఏ భోగాలు అనుభవించాలో మీ లోపల ఉన్న సూక్ష్మశరీరం రెడీ చేసి ఉంచుతుంది దానికి అనుగుణంగా ఈశ్మరుడు ట్రాన్స్‌ఫర్ పెడతాడు. ఈశ్వరుడు అంటే రూలర్. మనకి కనిపిస్తున్న ఈ లోకాలకి, పరలోకాలకి రూలరు ఎవరు అంటే ఈశ్వరుడే. మనలను, ఈ లోకాలను, సృష్టినంతా నియమించేవాడు ఆయనే.

భక్తి అంటే అకారణభక్తి ఉండాలి. అంటే నీకు ఏమీ కోరిక ఉండకూడదు. ఈశ్వరుడి పట్ల భక్తి నిలబడాలి. నువ్వు ఇంద్రియాలను నిగ్రహించాలంటే పరమాత్మ యందు మనస్సు

చెయ్యి. బుద్ధుని కుమారుడు ఒకసారి బుద్ధుడు దగ్గరకి వచ్చి నాకు ఆత్మజ్ఞానం ప్రసాదించండి అన్నాడు. ఒక పళ్లెంలో నీళ్ళు పోసి తెమ్మని ఆ పళ్లెంలో బుద్ధుని రెండు కాళ్ళు పెట్టాడు. రెండు నిమిషాలు బుద్ధుడు కాళ్లను నీళ్లలో ఉంచి తరువాత తీసేసాడు. ఆ నీళ్లలో నలకలు ఉన్నాయా అని కుమారుడుని అడిగాడు. చాలా నలకలు ఉన్నాయి అన్నాడు కుమారుడు. అప్పడు బుద్ధుడు ఏమన్నాడంటే ఆ పళ్లెంలో ఉన్న నీళ్లలో ఎన్ని నలకలు ఉన్నాయో నీ మనస్సులో అన్ని బలహీనతలు ఉన్నాయి. అవన్నీ నువ్వు నాశనం చేసుకుంటేనే కాని నీ హృదయంలో ఉన్న వస్తువు ఏమిటో నీకు తెలియబడదు, నీకు నిర్వాణసుఖం రాదు అన్నాడు. నువ్వు బయటకాదు చూడవలసింది నీ మనస్సులో చూచుకో. ఆ నలకలన్నీ నువ్వు ఎలిమినేట్ చేయగలిగితేనే నీ మనస్సు శుద్ధి అవుతుంది. నీ మనస్సు శుద్ధిఅయితే కాని, నీ బుద్ధి శుద్ధిఅయితే కాని నీకు నిర్వాణసుఖం రాదు.

దేహం నాది అనుకోవటం వల్ల దేహం అంటే మనకు బాగా ఇష్టం. దేహము నేను కాదని తెలిస్తే నాకు దేహం అంటే ఇష్టం ఏమీ రాదు. అది నేను అనుకున్నప్పడే నాకు ఇష్టం వస్తుంది. అది నేను కాదని తెలిసినప్పుడు నాకు ఇష్టం ఏమీ రాదు. ఇది మీకు అర్థమవ్వాలి. ఏ మనిషికీ పొరపాటు చెయ్యాలని ఉండదు కానీ పొరపాటు చేస్తున్నారు. దానికి కారణం ఏమిటి అని అర్జునుడు పరమాత్మను అడిగాడు. భగవంతుడు ఏమని చెప్పాడంటే నీకు పొరపాటు చెయ్యాలని లేదు కానీ నీలో ఉన్న కోరిక పొరపాటు చేయిస్తోంది. అది ఫోర్స్ ఆఫ్ హేబిట్, ఫోర్స్ ఆఫ్ డిజైర్. దాని వేగాన్ని నువ్వు తట్టుకోలేక పొరపాట్లు చేస్తున్నావు. కోరికని సంతృప్తి పరుచుకున్నప్పుడు గర్వం వస్తుంది. కోరిక నెరవేరకపోతే కోపం వస్తుంది. కామ, క్రోధాలు గ్రేట్ ఈటర్స్, బిగ్ ఈటర్స్. మీరు ఈ కామాన్ని, ఈ క్రోధాన్ని సంతృప్తి పరచలేరు. మీరు వాటిని బర్న్ చేయటం నేర్చుకోవాలి. కామక్రోధాలని సంతృప్తిపరుస్తూంటే అవి ఇంకా పెరిగిపోతాయి. అవి నిప్పుతో సమానం. మనం నిప్పు దగ్గర ఎంత జాగ్రత్తగా ఉంటామో కామక్రోధాల దగ్గర కూడా అంత జాగ్రత్తగా ఉండాలి అని గీతలో పరమాత్మ చెప్పాడు. డబ్బులేని వాళ్ల కంటే డబ్బు ఉన్నవాళ్ళే ఎక్కువ లోభిత్వంగా ఉంటారు. ఎందుచేతనంటే డబ్బు సంపాదిస్తూ ఈ డబ్బు సరిపోతుంది అనుకునేవాడు ఒక్కడూ లేడు. అందుచేత డబ్బుకి ఉప్పునీరు అని పేరు పెట్టారు. ఉప్పునీరు మీరు ఎంత తాగినా మీకు దాహం తీరదు. డబ్బు కూడా అటువంటిదే. మీరు వందకోట్లు సంపాదించినా మనకు ఇది సరిపోతుంది అనేటువంటి ఆ ఫుల్‌స్టాప్ రాదు. మనకి అసలు కోరికలు కాని, అలవాట్లు కాని లేవు అనుకోండి. మీకు







పురుషులు అని కాదు. రామకృష్ణుడు, రమణమహర్షి యుద్ధాలు చేయటానికి రాలేదు, వారు టీచింగ్‌కోసం వచ్చారు. ప్రతీ మహాత్ముడూ యుద్ధం చేయాలి అని ఎక్కడా లేదు, అది వారి శరీర ప్రారబ్ధాన్ని బట్టి ఉంటుంది. మీ టీచింగ్‌కు, మీ గురువుగారి టీచింగ్‌కు సంబంధంలేదు అని వివేకానందను అడిగితే నేను నేనులాగే ఉండాలి, మా గురువు మాగురువులాగే ఉంటాడు అని చెప్పారు. నేను మా గురువులాగ ఉంటే అది నాది తప్పు, మా గరువు నాలాగ ఉంటే మా గురువుది తప్పు, ఆయన ఆయనలాగే ఉంటాడు, నేను నేనులాగే ఉంటాను అని చెప్పారు. మా గురువుగారు తుండుగుడ్డ కట్టుకొన్నారని నేను తుండు కట్టుకొని తిరగాలా? ఆయన పాత్ర ఆయనది, నా పాత్ర నాది, అందుచేత పోల్చుకోకూడదు. మనం చొక్కా కుట్టించుకొనేటపుడు మన ఆది చూపిస్తాము కాని యితరుల ఆది చూపించము కదా. అలాగే మీ కుటుంబ పరిస్థితులు ఏమిటో చూసుకొని మీరు పనిచేయాలి కాని ఎవరో ఏదో చేస్తున్నారని వారిని అనుకరిస్తే చివరకు మీకు దుఃఖం మిగులుతుంది. అందుచేత మీరు స్వతంత్రంగా ఆలోచించుకొని మీ సంసారానికి తగిన పనే మీరు చెయ్యాలి కాని అనుకరణ పనికిరాదు.

రేపు నలుగురు పండితులు మిమ్మల్ని చూడటానికి వస్తున్నారు అని రామకృష్ణుడితో చెపితే నాకు చదువురాదు, వారు ప్రశ్నలు అడిగితే నేను చెప్పలేను ఎలాగ అని ముందు అనేవారు. తరువాత ఏమని చెప్పేవారు అంటే రేపు దేవి ఎలాగ మాట్లాడిస్తుందో అలాగే మాట్లాడతాను వారిని రానివ్వండి అనేవారు. వారి గురించి దేవి ముందే ఈయనకు చెప్పేది. వారు చదువుకొన్న మాట నిజమే కాని లోపలకు వెళ్ళి చూస్తే వారిలో సరుకు ఏమీ లేదు. వారికి డిటాచ్‌మెంట్ లేదు, డిస్‌క్రిమినేషన్ లేదు, వాళ్లకు ప్రపంచం అంటే ఆ కుటుంబమే ప్రపంచం, వారిని చూసి నువ్వు భయపడటం ఏంటి అనేది దేవి. వారు వచ్చేటప్పటికి వారి హృదయంలో ఏమి ఉందో ఈయనకు తెలిసిపోయేది. వారు అడిగినప్పుడు తిరగేసి ఈయన ప్రశ్న అడిగేటప్పటికి వారు పది నిమిషాలు ఉండి వెళ్ళిపోయేవారు. ఓ అమ్మా! నా దగ్గరకు అందరినీ లౌకికులను పంపిస్తున్నావు ఏమిటి? నా దగ్గరకు వచ్చి కోరికల గురించి అడిగేవారే తప్ప, భగవంతుడి గురించి మాట్లాడేవారు తక్కువగా ఉన్నారు. ఈ మొద్దుల్ని, లోకం గొడవల గురించి అడిగేవారిని పంపుతున్నావు. మోక్షం గురించి అడిగేవాడు ఒక్కడూ లేడు, నాకు మంచిబుద్ధిని ప్రసాదించు, వివేకాన్ని ప్రసాదించు, వైరాగ్యాన్ని ప్రసాదించు అని అడిగేవాడు

ఒక్కడూ రావటం లేదు, ఈ మొద్దులతో నేను పడలేకపోతున్నాను. నా దగ్గరకు భక్తులను ఎవరినీ పంపవా అని దేవిని అడిగేవాడు. కొంచెం టైముపడుతుంది, నువ్వు అనుకొనే బుద్ధిమంతులు, నువ్వు అనుకొనే వివేకవంతులు రాబోతున్నారు, నువ్వు కంగారు పడకు అని అమ్మ చెప్పేది. మీరు వస్తారని అమ్మ చెప్పింది, ఇంకా మీరు రావటంలేదు ఏమిటి, ఈ ప్రాపంచిక మనుషులు నన్ను పట్టుకొన్నారు. మీరు ఎప్పుడు వస్తారురా అని కేకలు పెట్టేవారు. బ్రహ్మానంద, శారదానంద, వివేకానంద, రామకృష్ణానంద వీళ్ళందరూ తరువాత వచ్చారు.

నిరంతరమూ నీ యోగక్షేమముల గురించి ఆలోచించుకొంటూ ఉంటే నీకు ఆత్మజ్ఞానం ఎలా వస్తుంది. నిరంతరం నీ పొట్ట గురించి ఆలోచించుకొంటున్నావు, నా సంతానం అందరూ గొప్పగా ఉండాలి అంటున్నావు, ఇప్పుడు నీకు ఏవో కొన్ని భోగాలు ఉన్నాయి, వాటిని పోకుండా చూడు, ప్రస్తుతం ఏ భోగాలు అయితే లేవో వాటిని అదనంగా ఇవ్వాలని భగవంతుని ప్రార్థించటం, ఇలా జీవిస్తూ నాకు ఆత్మజ్ఞానం కావాలి అంటే ఎలా వస్తుంది. నీ యోగక్షేమముల యందు, భోగముల యందు ఆసక్తి ఉండకూడదు. ఏ యింద్రియానికి ఏ భోగంతో కనెక్షన్ ఉందో దానిని కట్ చేస్తాను, దానిని నాకేస్తాను అన్నాడు రామకృష్ణుడు మీలో ఏ బలహీనతలు ఉన్నాయో ముందే అమ్మ నాకు చెపుతూ ఉంటుంది. వారు మంచివారే, ఏదో సాధన చేసుకొంటున్నారు కాని ఆ బలహీనతలనుండి బయటకు రాలేకపోతున్నారు. వాటిని తొలగించటానికే కదా నువ్వు ఈ భూమిమీదకు వచ్చింది. ఫలానా వాడికి ఫలానా యింద్రియానికి సంబంధించిన బలహీనత ఉంది, వాడు నీ దగ్గరకు వస్తున్నాడు, దానిని తొలగించు అని అమ్మ చెప్పేది. మీరు నా దగ్గరకు వస్తే ఆ బలహీనతలను నాకేస్తాను అన్నాడు రామకృష్ణుడు. మీరు అందరు నేను, నేను అంటున్నారు కదా. ఆ నేను నేను కాదని నీకు తెలిసేవరకూ భోగప్రవృత్తి నిన్ను వెంటాడుతూ ఉంటుంది.

మాయ అంతా గుణాల రూపంలో ఉంది. మనిషి గంటకు ఒకరకంగా ఉంటాడు. ఒకోసారి కోపంగా ఉంటాడు, ఒకోసారి ఆప్యాయంగా ఉంటాడు. ఇలా రకరకాలుగా మీ మనస్సు మారిపోతూ ఉంటుంది. అంటే సత్వగుణం, రజోగుణం, తమోగుణం మీలో తిరుగుతూ ఉంటాయి. రామకృష్ణుడి మాటలు అన్నీ బాగా సత్వగుణంతో ఉంటాయి. వివేకానందుడికి లోపల ఉన్నది సత్వగుణమే కానీ ఆయన మాట్లాడే మాటలు ఎక్కువ







ఇష్టపడుతున్నాము. ఏసు బైబిల్‌లో ఏమని చెప్పాడంటే మీరు సత్యానుభవం పొందాలి. అప్పటివరకూ మీకు ఫ్రీడం లేదు. హేపీనెస్‌లేదు, పీస్‌లేదు. అప్పటివరకూ మీరు ఈ బోడి బౌండు ఐ తోటి ఉండవలసిందే అన్నాడు. హృదయంలో ఉన్న సత్యం నువ్వు అనుభవం పొందాలి అంటే నీ మనస్సు అంతర్ముఖం అవ్వాలి. మీ మనస్సు బాహ్యాముఖానికి వెళు తున్నంతకాలం అది అంతర్ముఖం అవ్వదు. ఏ విషయాలవల్ల నీకు మనస్సు బహిర్ముఖం అవుతోందో అది నువ్వు చూసుకోవాలి. దానికి అనుకరణ కుదరదు. వ్యసనాలు, అలవాట్లు, వాసనలు అన్నీకూడా ఏ మనిషికి ఏమున్నాయో ఎవరికి వారే చూచుకోవాలి కాని సమూహంగా చూచేది కాదు. మీ మనస్సు ఏ కారణం వలన బహిర్ముఖం అవుతోంది అని ముందు అబ్జర్వ్ చెయ్యాలి. అబ్జర్వ్ చేసిన తరువాత ఆ కారణాలను రెడ్యూస్ చేసుకుంటూ రావాలి. ఇక్కడ సాధన కొంచెము కష్టమే. మీకు ఎన్నో జన్మల నుంచి వస్తున్నటువంటి వాసనలను బలహీనపరచటం కొంచెం కష్టమైన పనే. దానికోసం మీరు సాధన చేయాలి. కాలం కలసిరావాలి. గురువు యొక్క అనుగ్రహం ఉండాలి. ఈశ్వరుడి సహాయం ఉండాలి. ఇన్ని రకాలుగా కలిసివస్తేకానీ మీరు ఆ వాసనలనుండి బయటకు రాలేరు. గురువు చెప్పేది మీరు జాగ్రత్తగా శ్రవణం చెయ్యాలి, తరువాత మననం చెయ్యాలి. శ్రవణం చెయ్యకుండా, మననం చెయ్యకుండా విచారణ ఎలా ప్రారంభమౌతుంది. అసలు సబ్జక్టు మీరు వినాలి కదా! సబ్జక్టు వినకుండా మీరు విచారణ ఎలా చేయగలరు. సబ్జక్టు వినకుండా మననం ఎలా చేయగలరు. అసలు మొక్క వెయ్యకుండా అది చెట్టు ఎలా అవుతుంది, కాయలు ఎలా కాస్తుంది.

సుఖం ఎలా వస్తుంది అని ఒకరు బుద్ధుడిని అడిగారు. సుఖం ఎలా రావటం ఏమిటి నువ్వే సుఖం అన్నాడు బుద్ధుడు. అయితే నాలో సుఖం ఉంటే అది నాకు తెలియాలికదా అన్నాడు. అప్పడు బుద్ధుడు ఏమని చెప్పాడంటే నేను, నాది అనేవి రెండు తలంపులు. ముందు వాటిల్లోంచి నువ్వు విడుదల పొందాలి. చెట్టు ఉందనుకోండి దాని ఆకుల్ని, రొబ్బల్ని నరికివేయటం తేలికే కానీ భూమిలో ఉన్న వేరును నరకటం కష్టం. అలాగే ఈ దేహము నేను అనే తలంపు మూలతలంపు. ఈ నేను ఉంటే నాది వచ్చేస్తుంది. అవి రెండూ నిజమా అంటే అవి తలంపులు మాత్రమే. వాటిలోనుండి నువ్వు విడుదల పొందితే నేను చెప్పిన సుఖం ఎలా ఉందో నీకు అనుభవంలోనికి వస్తుంది. నేను, నాది అనే తలంపుల్లోంచి విడుదల పొందటానికి ప్రయత్నం

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 13-12-2012, గొరగనమూడి)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈరోజు జ్ఞానానంద గృహపరిత్యాగం చేసినరోజు. జ్ఞానానందస్వామి మన ప్రాంతంలో జన్మించిన మహర్షులలో, మహాత్ములలో ఒకరు. రామకృష్ణుడు బోధించినదంతా జ్ఞానానంద స్వామి జీవించి చూపించారు. జ్ఞానానందస్వామిని భక్తులు గొరగనమూడి స్వాములవారు అని పిలిచేవారు. జ్ఞానానందస్వామి దగ్గరకు స్టూడెంట్స్, టీచర్స్, లెక్చరర్స్, డాక్టర్స్, ప్లీడర్స్ ఇటువంటివారు ఎక్కువమంది వస్తూండేవారు. ఆయనకి భక్తులతో అనుబంధం తక్కువ. ఆయన దగ్గరకి భక్తులు వచ్చి మమ్మల్ని ఏ పుస్తకం చదవమంటారు అని అడిగితే, యోగ వాశిష్టం చదవమని చెప్పేవారు. యోగవాశిష్టం రాముడికి వశిష్టుడు బోధించినటువంటి తత్వబోధ. అది అధ్యయనం చేయటం కొంచెం కష్టం. కానీ జ్ఞానానంద అలా ఎందుకు చెప్పేవారంటే మనోనాశనానికి వశిష్టుడు అందులో చాలా మార్గాలు చూపించాడు. మనస్సు నశించకుండా మనకు తత్వం తెలియదు. అందుకు జ్ఞానానందస్వామి భక్తులను యోగవాశిష్టం చదవమని చెప్పేవారు.

మన అందరికీ మనస్సుని బాగుచేసుకోవటం కంటే శరీరాలు అంటే ఎక్కువ ఇష్టం. ఏసుక్రీస్తు ఏమని చెప్పాడంటే మీ శరీరానికి ఇచ్చే ప్రాముఖ్యత మరణానంతరం ప్రయాణం చేసే జీవుడికి ఇవ్వరా? నీ తలమీదున్న వెంట్రుకలు తెల్లబడిపోతే నల్లగా చేసుకోవటానికి బ్యూటీపార్లర్‌కి వెళుతున్నారు. మీ జుట్టు విషయంలోనే అంత జాగ్రత్తగా ఉన్నప్పుడు మీ శరీరం మరణించిన తరువాత ప్రయాణం చేసే జీవుడిని బాగుచేసుకోవటానికి ఆ మాత్రం ప్రాముఖ్యత కూడా ఇవ్వరా? అని ఏసు అన్నాడు. మీలో ఎవరైనా దేహం అంటే ఇష్టంలేని వాళ్ళు ఉన్నారా? మీ దేహానికి రోగం వస్తే ఆరోగం తగ్గించుకోవటానికి ఒక్క ఎకరం పొలం ఉంటే ఆ ఎకరం పొలం అమ్మేసి వైద్యానికి దేశం అంతా తిరుగుతాము. ఎందుకు దేహం అంటే మనం అంత ఇష్టపడుతున్నాము. శరీరం కోసం మనం అంత ఖర్చు పెట్టవలసిన అవసరం ఏముంది? పోనీ మన మనస్సు బాగుచేసుకోవటానికి ఒక్క రూపాయి ఖర్చు పెడుతున్నామా? మన శరీరాలని మనం ఇష్టపడటానికి కారణం శరీరం పోతే ఇంద్రియాలు పోతాయి, ఇంద్రియాలు పోతే మన వాసనల్ని, మన కోరికల్ని, భోగాలని మనం సంతృప్తి పరుచుకోలేము. ఆ ఇంద్రియాలు దేనికి ఉన్నాయి. శరీరానికి ఉన్నాయి. అందుకు శరీరం అంటే మనం







రజోగుణంగా ఉన్నట్లు పైకి మనకు కనిపిస్తాయి. అంత వేగంగా చెపితేకాని నువ్వు నిద్రనుండి మెలుకువలోనికి రావు. మొద్దు నిద్రపోయేవాడిని ఏమండీ లేవండి, ఏమండీ లేవండి అని నెమ్మదిగా అంటే వాడు ఎక్కడ లేస్తాడు, పిచ్చి కేకలు వేస్తేగానీ వాడికి మెలుకువరాదు. అంటే మనకోసం రజోగుణం నటిస్తాడు. స్వామీజీ చెప్పే మాట రజోగుణంతో ఉన్నట్లు మనకు అనిపిస్తుంది కానీ లోపల ఉన్నది సత్వగుణమే. స్వామీజీకి భయం అనేది తెలియదు. ఒకసారి ఆయన లండన్‌లో మాట్లాడుతూ ఇండియా వారు చాలా పేదరికంలో ఉన్నారు. ఇప్పుడు మీరు పాలకులుగా ఉన్నారు, మేము బానిసలుగా ఉన్నాము. మీరు మమ్మల్ని బాగుచేయాలి కాని ఇంకా దారిద్ర్యం అనుభవించేలా చేయటం ఏమైనా న్యాయంగా ఉందా అని ఇంగ్లీషువారిని అడిగాడు. అంటే అంత నిర్భయంగా మాట్లాడేవాడు.

శుకుడికి చదువుకోవటం అయిపోయిన తరువాత ఆయన తండ్రి వేదవ్యాసుడు ఏమన్నాడంటే నువ్వు చదువుకోవలసినదంతా చదువుకున్నావు, ఇంక పెళ్ళి చేసుకో అన్నాడు. ఆ చదువు కూడా పూర్తిఅయిపోయింది అన్నాడు శుకుడు. పెళ్ళి అవసరం లేకుండా సుఖంగా ఎలా జీవించాలో, సంసారంతో గాని సమాజంతో గాని సంబంధం లేకుండా ఎలా జీవించాలో అదికూడా నేర్చుకొని వచ్చాను, ఇంక నాకు పెళ్ళి ఏమిటి అన్నాడు శుకుడు. చాలామంది బ్రహ్మచారులు ఏమనుకొంటున్నారంటే మేము బ్రహ్మచర్యం అవలంభిస్తున్నాము కదా సెక్స్‌ని దాటిపోయాము అనుకొంటున్నారు. అది తప్పు. శరీరభావన ఉన్నంతకాలం, పురుషుడు నేను పురుషుడిని అనుకొన్నంతకాలం, స్త్రీ నేను స్త్రీని అనుకొన్నంతకాలం మీరు సెక్స్‌ను జయించలేరు. అంటే అక్కడ దేహగతమైన నేను ఉందికదా? నేను కాని దానిని నేను అనుకొంటున్నావు కదా? అది ఉన్నంతకాలం నువ్వు సెక్స్‌లెస్‌స్టేట్‌ను పొందలేవు. పెళ్ళి చేసుకోకుండా ఉన్నంతమాత్రంచేత నీకు ఆత్మజ్ఞానం వచ్చేయదు, బ్రహ్మచర్యం జ్ఞానం సంపాదించడానికి సహకరిస్తుంది, దానివల్లే నీకు మోక్షం వచ్చేయదు. దేహగతమైన నేను, ఫాల్స్ ఐ నశించాలి.

నా చదువు పూర్తి అయిపోయింది అని ఒకరు వివేకానందతో చెప్పారు. తరువాత ఏమిచేస్తావు అని ఆయనను అడిగితే పెళ్ళిచేసుకొంటాను అన్నాడు. మరి తరువాత ఏమి చేస్తావు అంటే సంసారం ఉంటుంది కదా పోషణకోసం ఉద్యోగం చేస్తాను అని చెప్పాడు.

తరువాత ఏమిటి అంటే ముసలివాడను అయిపోతాను అన్నాడు, తరువాత ఏమిటి అంటే చనిపోతాను అని చెప్పాడు. అంటే చదువుకోవటం, పెళ్ళిచేసుకోవటం, ఉద్యోగం చేయటం ఇవి అన్నీ చివరకు చావటానికేనా, ఇంకేమీ లేదా? బుద్ధి తక్కువవాడా అన్నాడు. చదువవలెను, చదువవలెను చావులేనిచదువుచదువ వలెను అన్నాడు ప్రహ్లాదుడు. శరీరానికి మరణం వచ్చినప్పుడు ఆ శరీరం పోతుంది, ఆ శరీరంతో నాకు ఉన్న సంబంధం తెగిపోతోంది కాని నేను ఉంటాను అనే అనుభవం నువ్వు సంపాదించాలి అంటే ఆ ఉండటం అనేది నీకు అనుభవంలోనికి రావాలి అది ప్రహ్లాదుడు చెప్పేది. ఒక రష్యన్ రచయిత ఏమన్నాడంటే పెద్దపెద్దవాళ్లు అందరూ దేవుడిని ఒక ఆబ్జక్టుగా చూపించి, ఆయనను వర్ణించి చెపుతున్నారు కాని ఏదేవుడి గురించి అయితే నీవు చెపుతున్నావో, దేనినైతే వర్ణిస్తున్నావో అదే నీవు అని చెప్పి, అలా చెప్పటమే కాదు అది నీకు అనుభవంలోనికి తీసుకొని వచ్చే టీచర్సు కనబడటంలేదు అని చెప్పాడు. వాడు అంతటి వాడు, వాడిని ఆశ్రయించు, వాడిని పూజించు, వాడికి అభిషేకం చెయ్యి, వాడి కళ్యాణం చెయ్యి ఇటువంటి గొడవలే కాని అసలు ట్రూత్‌ను టచ్ చేయరేమిటి? నువ్వు సత్యానుభవం పొందాలి, అప్పుడే నీకు ఫ్రీడమ్ వస్తుంది. సత్యానుభవం పొందటానికి ప్రయత్నం చేయటం మానేసి రోడ్డు మీద దుమ్ము అంతా మీద వేసుకొని తిరుగుతావు ఎందుకు? దేవుడు అక్కడ ఉన్నాడు, అక్కడికి వెళ్ళండి మీ కోరిక నెరవేరుతుంది అని ఇలా చెప్పేవాడేగాని మీ మనస్సును ఉపసంహరించి, దానిని లోపలకు తీసుకొని వెళ్ళి, సత్యం గురించి చెప్పి, అది నీకు అనుభవంలోనికి తీసుకొని వచ్చేవాడు ఎవడు కనబడటంలేదు.

మీకు మంచి జరిగినా, చెడ్డ జరిగినా అది నాకు తెలియకుండా రాదు, ఈ సృష్టిలో నాకు తెలియకుండా ఏదీ జరగటానికి వీలులేదు అన్నాడు పరమాత్మ. ఎందుచేతనంటే వాటి వలన మీరు కొన్ని పాఠాలు నేర్చుకోవాలి. కొన్ని విషయాలు ఎదుటివారు చెప్పటంవలన మనకు తెలియదు, మనం వాటిని అనుభవించాలి. వివేకానంద ప్రతీ విషయం పాజిటివ్‌గా చెపుతాడు అని ఠాగూర్ అన్నారు. నువ్వు చెడ్డవాడవు అని ఎవడితోటి చెప్పడు. నువ్వు మంచివాడవే కాని జ్ఞానం సంపాదించటానికి ఈ మంచితనం సరిపోదు, ఇంకా మంచి వాడవు అవ్వటానికి ప్రయత్నం చెయ్యి అని చెపుతాడు అంతేగాని ఎవడినీ నువ్వు చెడ్డవాడవు అనడు. మీ తింకింగ్ వలన వాడు మంచివాడు, వీడు చెడ్డవాడు అని మీరు అనుకొంటున్నారు కాని ఉన్నదంతా మంచే. ఈ సమాజాన్ని బాగుచేయాలని మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా,







ఎన్ని మార్పులు తీసుకొని వచ్చినా అది కుక్కతోకవంటిది. కుక్క తోక వంకరను ఎవరు తీయగలడు. ఒక చెడ్డను తొలగించి ఏదోమంచి చేయాలని మీరు ప్రయత్నం చేసినా ఆ మంచి వెనకాలే ఇంకో చెడ్డ వచ్చేస్తుంది. ఇవి షాడోస్. పగలు, రాత్రి ఒకదాని తరువాత ఒకటి ఎలా తిరుగుతూ ఉంటాయో అలాగే ఈ మంచిచెడ్డలు సమాజం ఉన్నంతకాలం ఒక దాని వెనుక ఇంకోటి తిరుగుతూ ఉంటాయి.

నిరంతరం నీ యోగక్షేమముల గొడవలో ఉండవద్దు. ప్రక్కన సమాజం ఉంది, ఆ సమాజరూపంలో ఉన్నవాడు ఈశ్వరుడే. అందుచేత 24 గంటలు నీ పొట్టగురించే ఆలోచించుకోవద్దు, తోటిమనిషి గురించికూడా కొంత ఆలోచించు. కనిపిస్తున్న మనిషి మీదే నీకు ప్రేమలేనప్పడు కనిపించని దేవుడి మీద నాకు ప్రేమ ఉంది, నాకు భక్తి ఉంది అని మీరు చెపితే నేను ఎలా నమ్మాలి అన్నాడు వివేకానంద. మీరు సమాజాన్ని ఉద్ధరించనక్కర లేదు, మీ జీవితంలో ఎప్పడైనా ఏమనిషికైనా ఉపయోగపడ్డారా? ఏమనిషినైనా ప్రేమించారా? మీకు ఉన్న దానిలో ఎవరితోటి అయినా షేర్ చేసుకున్నారా? మీ అంతట మీరు బాగా ఆలోచించుకోండి. ఆత్మజ్ఞానం గురించి శ్రవణం చెయ్యగా చెయ్యగా, దానిని మననం చెయ్యగా చెయ్యగా నువ్వు ఏదిగా ఉన్నావో దాని తాలుక అనుభవం నీకు వస్తుంది. నువ్వు చెయ్యి ఇలా పెడితే అంతటా నీరు దొరికేటప్పడు ఇంక నీకు చెరువుతోటి, కాలువతోటి పని ఏముంది? అలాగే నీకు ఆత్మసుఖం, స్వరూపసుఖం నీ చేతికి అందినప్పడు ఇంక విషయసుఖాలతోటి నీకు సంబంధం ఏమిటి? నీలోపల ఉన్నటువంటి ఉత్తమసుఖం నీకు అందినప్పడు ఇంక నీ మనస్సును విషయాలమీదకు వెళ్ళు, వెళ్ళు అని తరిమేసినా, అది వెళుతుందా? అది వెళ్ళదు. రోగం ఉన్నవాడికి డాక్టరుతో పనికాని రోగం లేనివాడికి డాక్టరుతో పని లేదు. సత్యానుభవం పొందినవాడికి దేవుడు ఉన్నాడా, లేడా అనే చర్చ కూడా అక్కరలేదు. భగవంతుడు ఉన్నా వాడి అవసరం వీడికి లేదు. ఆత్మసుఖం పొందినవాడికి ప్రపంచంలో ఉన్న భోగాలతో పనిలేదు, ఇంద్రియాలతో పనిలేదు, శరీరంతో పనిలేదు, దేవుడితో పనిలేదు, వాడికి దేనితోను పనిలేదు. భగవదనుభవం పొందినవాడికి ఏదీ అవసరం లేదు. ఆత్మశాంతి, ఆత్మజ్ఞానం నీకు అనుభవంలోనికి వచ్చేవరకు విషయాల వెంట ఇంద్రియాలు తిరుగుతూనే ఉంటాయి. దీనిని ఎవడూ ఆపుచేయలేడు. ఒకవేళ తాత్కాలికంగా నిగ్రహించుకొన్నా మళ్ళీ విజృంభిస్తూ ఉంటాయి.

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

జనవరి 27 జిన్నూరు శ్రీ రమణక్షేత్రం

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

**- Mahabharatha**

# కాలం

మనము మరొక నూతన ఆంగ్లసంవత్సరము 2013లోకి ప్రవేశించాం. కాలగమనంలో అనేక సంవత్సరాలు దొర్లిపోతూనే ఉన్నాయి. జీవితం క్షణికమైనది. కాలం కదిలిపోతూనే ఉంది, ఎవరి కోసమూ ఆగదు. కాలంతోపాటే మనమూ పయనించి శ్రద్ధగా సాధన చేసుకొని తరించాలి. కాని సాధారణంగా మనము చేసే పని భవిష్యత్తు గురించి ఊహలతోనూ, గతించిన కాలం గురించి వ్యర్థంగా చింతిస్తూనో, వర్తమాన కాలాన్ని వృధా చేస్తూ ఉంటాము. పాముపుట్ట దగ్గర మనం ప్రశాంతంగా నిద్రపోవడం ఎలా సాధ్యం కాదో, గతించిన కాలము మరియు భవిష్యత్తు గూర్చిన చింతతో వర్తమానంలో శాంతిగా ఉండలేము. జనన మరణ సంసార చక్రము నుండి విడుదల పొంది శాశ్వతమైన అమృతస్థితిని తానుగా అనుభవైకవేద్యం చేసుకొను నిమిత్తమే, ఒక కాలంలో మానవ దేహాన్ని ధరించి ఈ భూమి మీదకు వచ్చాం. కాలప్రవాహంలో అన్ని దేహాలు కనుమరుగై పోతాయి. కాబట్టి ఈ పనిముట్టును తానెవరో? అనుభవైకవేద్యం చేసుకొనుటకు ఉపయోగించుకోవాలి. గమ్యాన్ని మరిచిపోకూడదు. ఏమార్గంలో ప్రయాణం చేసినా 'మనోనాశనం' గమ్యం! మన లక్ష్యాన్ని త్వరితంగా చేరాలి. నామ, రూప, దేశ, కాలాలకు అతీతమైనది మన స్వరూపం. మన ఆధ్యాత్మిక పురోభివృద్ధికి అవరోధాలు బాహ్య ప్రపంచంలో లేవు, మన లోపలే ఉన్నాయి. వాటిని గుర్తించి, వాటినుండి గురువు అనుగ్రహం ద్వారా విడుదల పొందాలి, అదే నిజమైన ప్రగతి. అంతరంగంలోని మాలిన్యాలను నిర్మూలించుకోవాలి. వినయం, క్రమశిక్షణ, విచక్షణా జ్ఞానాన్ని, అభివృద్ధి చేసుకోవాలి. క్షమాగుణం, శాంతతత్త్వం మన స్వభావం కావాలి. నిరంతరం మార్పుచెందే దృశ్య విషయాల మీద కాకుండా, ఆ మార్పులను గుర్తించే నేనెవరో? ఆ సత్యం మీద దృష్టిని కేంద్రీకరించాలి. నిరంతరం శ్రమించి కాలాన్ని సద్వినియోగం చేసుకొని, కాలాతీతస్థితికి చేరుకోవాలి. **- చావలి సూర్యనారాయణమూర్తి**, అమలాపురం

# ప్రేమ దోషాలను ఎంచదు

మనం ప్రతీవారిని ఆత్మ స్వరూపులగానే భావించాలి. కులం అడగకూడదు. దానికి అప్పడు ప్రాముఖ్యం పోతుంది. శ్రీనాన్నగారు "మీరు మనస్సుతో చూడకండి దానిలో పరిమితులు ఉన్నాయి. ఆత్మగా చూడండి" అంటారు. మనుషుల మధ్య ఏర్పడే ఘర్షణలను, కక్షలను తొలగించే శక్తి ప్రేమకు ఉంది. పాప పుణ్యాలు మానవదృష్టి నుంచి మాత్రమే. అవి స్వతసిద్ధగుణాలు కావు. మొత్తం విశ్వదృష్టితో దేవునికి అన్నీ ఒక్కటే. ప్రపంచంలో చెడు ఉంటే మంచి తెలుస్తుంది. దేని విలువ దానిది. ప్రపంచంలో దేన్ని ఏ ఉన్నత ప్రయోజనం కోసం దేవుడు సృష్టించాడో, ఏ సంఘటన ఏ ఉన్నత, ఉత్తమ లక్ష్యం కోసం జరుగుతుందో పరిమిత గ్రహణ శక్తిగల మనకు తెలియదు. ఏదైనా మనం నివసించే ప్రపంచం ఉన్నంతలో ఉత్తమమైనదే తప్ప నిర్దుష్టమైనదికాదు. నిర్దుష్టత్వం దేవునిలోనే ఉంది. మొదట గురువును అవాజ్యంగా ప్రేమించగలిగితే పిదప లోకాన్ని అంతా గురుస్వరూపంగా భావించి సమస్త ప్రాణులయందు అకారణ ప్రేమను పెంచుకోవటం సాధ్యమౌతుంది. గాంధీజీ "ఇతరులు పొరపాట్లు చేసినప్పడు మనం కూడా ఒకప్పడు ఆ పొరపాట్లను చేసి ఉంటామని మనస్సుకు నచ్చచెప్పి ప్రేమ పథం నుండి మనస్సును వైదొలగకుండా చూచుకొని, అఖిల భూతాలయందు సమానమైన అనురాగం ఉన్నప్పడు మాత్రమే సత్యపథం దారి చూపుతుంది" అన్నారు. మనకు ఒక పని చేసి పెట్టేవానియందు మాత్రమే ప్రేమ ఉంటుంది కాని ఏ పనీ చేయనట్టి వానియందు కూడా మనకు ప్రేమ ఉండాలి. ప్రేమలోకమంతా ఉందని ఆనందానికి అవధి ఉండదు. అదే పరిపూర్ణ బ్రహ్మానంద స్థితి అని మనస్సులో దాన్ని పొదుకోవాలి అని అనుభవజ్ఞులు రుజువు చేస్తారు. ఎవ్వరినీ చెడ్డవాళ్ళు అనవద్దు ఇదే జ్ఞాన మంటే వాక్ పౌరుషం ఉంటే మనస్సు దేహం చెడిపోతుంది. భగవంతుని సన్నిధానంలో వాటికి స్థానం లేదు. అవి ఉన్న వారిమీద అందరూ ఉమ్ము వేస్తారు. ప్రేమతత్త్వం పవిత్రమైన నీళ్ళు సత్యం, సంతృప్తి రెండు ఎడ్లు. వినయం నాగలి, చైతన్యమే దున్నేవాడు. భగవత్ చింతన నామం ఎరువు. ఆయన కృప పంట, దానిముందు మిగిలింది అంతా 'మాయ'. మన కర్మలు ఇలా ఉంటే మనకు భగవంతునికి ఎడబాటు ఉండదు. సాధకుడు ఇలా అనుకోవాలి. "నాకంటే అందరూ భక్తిగల వాళ్ళే. నేను మాత్రం గురువు ఉపదేశాన్ని స్వీకరించి నిశ్చలంగా నా గురుదేవుడు ప్రేమ ప్రభువు అని ఆయన్నే ప్రేమిస్తూనాను ఆయన నన్ను విసర్జించరు" అనే ప్రగాఢమైన ధీమా కలిగి ఉండాలి. గురువు మనపై అకారణంగా కోపగించినా అది మనలను ప్రేమగీటురాయి మీద పరీక్షిస్తున్నారు సుమా! అనే హెచ్చరికను కూడా విడవకూడదు. ప్రేమతో కూడిన గురుభక్తి లేకపోతే దేహమూ, మనస్సు నిర్మలంగా ఉండవు. మనం మనలను ముందు నిర్మలం చేసుకొని మన గురువును అనన్య భక్తితో ప్రేమిస్తే మనకు సత్య స్వరూపం గోచరిస్తుంది. మనం మన గురుదేవులను ప్రేమించకుండా ఉండలేనప్పడు గురువు మనలను అమితంగా ప్రేమిస్తున్నారని కొలబద్ధ ఇది సత్యం - సత్యం - సత్యం.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్థవరం**